ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం 31 ఆగస్టు 2026

పదేళ్ల తర్వాత కొత్త రూపం.. జీహెచ్ఎంసీకి కొత్త లోగో!

మూసారాంబాగ్‌లో సీఎం రేవంత్ చేతుల మీదుగా మూడు కార్పొరేషన్ల లోగోలు రిలీజ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31:

గ్రేటర్ హైదరాబాద్‌కు కొత్త రూపు వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మూసారాంబాగ్‌లో పర్యటించి.. జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా ఏర్పాటైన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల నూతన లోగోలను అధికారికంగా ఆవిష్కరించారు.పాలనా సౌలభ్యం, నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ నుంచి రెండు కొత్త కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మూడు కార్పొరేషన్లకు ప్రత్యేక గుర్తింపుగా కొత్త లోగోలను రూపొందించింది.

మూసారాంబాగ్ కొత్త బ్రిడ్జిని ప్రారంభిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

హమ్మయ్య..... బ్రిడ్జి స్టార్ట్!

- మూసీపై హైలెవల్ షురూ..
- ట్రాఫిక్ కష్టాలకు ఇక ఫుల్‌స్టాప్!
- అంబర్‌పేట్--మూసారాంబాగ్ మధ్య ప్రారంభం..
- నగరవాసులకు బిగ్ రిలీఫ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31

మూసారాంబాగ్--అంబర్‌పేట్ మధ్య ట్రాఫిక్ తిప్పలు పడ్డ జనానికి ఎట్టకేలకు ఫుల్ రిలీఫ్ దొరికింది. మూసీ నదిపై నిర్మించిన కొత్త హైలెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వీహెచ్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అంబర్? పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దీంతో అంబర్‌పేట్, మూసారాంబాగ్, మలక్‌పేట్, రామాంతపూర్, కాచిగూడ నుంచి దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్ వైపు వెళ్లే వాహనదారులకు ప్రయాణం మరింత ఈజీ అయ్యింది.

అంబర్ పేట మున్సిపల్ మైదానంలో భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి

వెయ్యి రోజులు.. రేవంత్ మార్క్!

బ్రిడ్జి ప్రారంభం అనంతరం అంబర్ పేట మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ప్రజాపాలనలో వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ కాలంలో అనేక సంస్కరణలు చేపట్టి విధ్వంసమైన తెలంగాణను అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సీఎం.. తెలంగాణను ధనిక రాష్ట్రంగా అప్పగిస్తే రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో జీతాలు సక్రమంగా ఇవ్వలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని అన్నారు.

"ఆ భారం అంతా నా నెత్తిమీదే.."

రిటైర్మెంట్ వయసును 58 నుంచి 61 ఏళ్లకు పెంచడంతో 2024 నుంచి రిటైర్ అవుతున్న ఉద్యోగుల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని సీఎం చెప్పారు.నెలకు సుమారు వెయ్యి మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని తెలిపారు. పాత బకాయిలుగా రూ.8 వేల కోట్ల భారం మిగిల్చారని ఆరోపించారు.రిటైర్మెంట్ బకాయిల కోసం రూ.600 కోట్లు చెల్లించామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 72 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని ప్రకటన.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

"మీరా.. నా పాలనను ప్రశ్నించేది?"

బతుకమ్మ చీరల్లో కమిషన్లు తీసుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం మండిపడ్డారు. అంబర్‌పేట్ బతుకమ్మకుంట ఆక్రమణలను తొలగించి ఆడబిడ్డలకు తిరిగి అందించామని చెప్పారు. ప్రజల ఆస్తులను కాపాడేది ఎవరో.. కబ్జాలు చేసేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు.హైదరాబాద్ వేగంగా విశ్వనగరంగా విస్తరిస్తోందని.. నగర అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. "క్యూర్.. ప్యూర్.. రేర్" విధానంతో హైదరాబాద్‌ను ప్రపంచ నగరాలతో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

కాలేరు వినతి.. అంబర్‌పేట్‌కు మరిన్ని వరాలు!

అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు.ప్రభుత్వ సమీకృత భవనాల ఏర్పాటు, హిందూ శ్మశానవాటికల అభివృద్ధి,

పేదలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో చేయూత పింఛన్ల సంఖ్య పెంపు. నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

మొత్తానికి.. మూసీపై కొత్త బ్రిడ్జి షురూ కావడంతో అంబర్‌పేట్--మూసారాంబాగ్ రూట్‌లో ట్రాఫిక్ తిప్పలకు చెక్.. ప్రయాణికులకు ఇక ఫుల్ జల్సా..

కల్యాణలక్ష్మికి కోర్టు బ్రేక్.. స్టేపై సర్కార్ అప్పీల్!

2 లో

మోదీ..ఇరాన్ ప్రెసిడెంట్ భేటీ.. యుద్ధం నడుమ బిగ్ బైటాక్!

2 లో

నేపాల్‌లో ప్రకృతి బీభత్సం.. 903 మంది మృతి.. ? 4,247 మంది గల్లంతు!

2 లో



వరదలో దున్నపోతుపై రైడ్.. అసలు మేటర్ తెలిస్తే షాక్!

3 లో

సీఎం సభకు కాంగ్రెస్ జోష్..

ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31

: అంబర్‌పేట నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభకు బాగ్ అంబర్‌పేట డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, బాగ్ అంబర్‌పేట కంటెస్టెడ్ కార్పొరేటర్ శంభుల ఉషాశ్రీ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు ముత్తా రోహిత్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాజీ కార్పొరేటర్ పి.నారాయణస్వామి, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గడ్డం శ్రీధర్‌గౌడ్, బాగ్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు రావుల సుధాకర్, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ నేత, కాంగ్రెస్ సీనియర్ నేత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల నినాదాలతో ర్యాలీ జోష్‌గా సాగింది.

చెత్త కుప్పపై కంప్లైంట్.. సీఎం సభకు ముందే బీజేపీ నేతల అరెస్ట్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31

:సీఎం రేవంత్‌రెడ్డి అంబర్‌పేట పర్యటన సందర్భంగా బీజేపీ నేతలు హల్‌చల్ చేశారు. అంబర్‌పేట ఫ్లైఓవర్ కింద.. మహంకాళి దేవాలయం వద్ద పేరుకుపోయిన చెత్తకుప్ప సమస్యపై సీఎంకు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో అంబర్‌పేట పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో బీజేపీ నేతలు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, పంజాల గిరిధర్‌గౌడ్, దడిగా జగన్‌యాదవ్, పి.నాగరాజుచారి, ఏడెల్లి బాలు, యోగేష్‌గౌడ్, ఇమిడి అరేందర్ తదితరులు ఉన్నారు. చెత్త సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన తమను పోలీసులు అరెస్ట్ చేశారని బీజేపీ నేతలు తెలిపారు.

ప్రేమ వ్యవహారమా..? ఏఆర్ కానిస్టేబుల్ మృతి.. అంబర్‌పేటలో కలకలం!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31

: అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 25 ఏళ్ల ఏఆర్ కానిస్టేబుల్ నిభాష్ మృతి కలకలం రేపింది. తిరుమలనగర్‌లో నివాసముంటున్న నిభాష్.. పెట్లబురుజులో విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి అతడు బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కొంతకాలంగా ఓ యువతితో ప్రేమలో ఉన్న నిభాష్‌కు పెళ్లిపై యువతి కుటుంబం నుంచి వ్యతిరేకత ఎదురైనట్లు సమాచారం. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు అనుమానిస్తున్నారు. ఘటనకు ముందు స్నేహితులకు వాట్సాప్‌లో కీలక సందేశాలు పంపడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చేరుకునేలోపే నిభాష్ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన అంబర్‌పేట పోలీసులు.. వాట్సాప్ మెసేజ్‌లు, ఫోన్ డేటా, వ్యక్తిగత పరిస్థితులు, కుటుంబ వ్యవహారాలపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమ వ్యవహారమే కారణమా.. లేక మరేదైనా ఒత్తిడి ఉందా అన్నది తేలాల్సి ఉంది. 2024లో కానిస్టేబుల్‌గా ఎంపికైన నిభాష్ మృతితో కుటుంబం, స్నేహితులు, సహచరుల్లో విషాదం నెలకొంది.

గణేష్ ఉత్సవాలకు జోష్..

సెప్టెంబర్ 2న ధర్మ రక్షణ సభకు పిలుపు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31:

బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం డీడీ కాలనీలోని అహోబిల మఠం కల్యాణ మండపంలో జరిగింది. డివిజన్ కన్వీనర్ చుక్క జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భేటీకి పార్లమెంట్ కో-కన్వీనర్ జి.ఆనంద్‌గౌడ్, అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ అచ్చిని రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ చొరబాట్లను అడ్డుకుని దేశం, ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2న అశోక ఫంక్షన్ హాల్‌లో జరిగే "ధర్మ రక్షణ సభ"కు ప్రతి ఒక్కరూ తరలివచ్చి హిందువుల ఐక్యత, శక్తిని చాటాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి నియోజకవర్గ కో-కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూసారాంబాగ్ బ్రిడ్జి చాలు అయిపోయింది... ట్రాఫిక్ జంజాట్ ఖతం!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 31:

అంబర్‌పేట పబ్లిక్ ఎంతో టైం నుండి వెయిట్ చేస్తున్న మూసారాంబాగ్ బ్రిడ్జి ఫైనల్‌గా స్టార్ట్ అయిపోయింది భాయ్.. రూ. 52 కోట్లతో తయారైన ఈ బ్రిడ్జితో అంబర్‌పేట, మూసారాంబాగ్ ఏరియాలో ట్రాఫిక్ చిక్కులు ఖతం, రాకపోకలు ఫుల్ ఆసన్ అని బీఆర్ఎస్ లీడర్ ఎర్రబోలు నరసింహారెడ్డి మస్తు ఖుషి అయ్యిండు. అప్పట్లో కేసీఆర్, కేటీఆర్ సార్ లు ఫండ్స్ ఇచ్చి శంకుస్థాపన చేస్తే, మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ భాయ్ రోజూ ఫాలోఅప్ చేసిండని తెలిపిండు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సారు ఈ బ్రిడ్జిని దర్జాగా పూర్తి చేసి పబ్లిక్‌కి ఇచ్చిండు. పార్టీలు వేరే కానీ, డెవలప్‌మెంట్ మాత్రం కిర్రాక్ అని మోరు శ్రీరాములు ముదిరాజ్, రామారావు యాదవ్, సాయి కుమార్ సంతోషంగా చెప్పారు. ఇంకేం ముంది బేఫికర్గా సవారీ చేయండి మరి..

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

స్టాక్ మార్కెట్‌లో నష్టాల హంగామా..ఇంటర్నేషనల్ దెబ్బకి సీన్ తలకిందులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31

ఇయ్యా ల సోమవారం రోజున దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఏక్ దమ్ దిగువకు పడిపోయాయి.. ఇంటర్నేషనల్ మార్కెట్ల నుంచి దేడ్ దిమాగ్ సంకేతాలు రావడం, ఐటీ, రియల్టీ షేర్లమ్మేసి ఇన్వెస్టర్లు హడావుడి చేయడంతో మార్కెట్ పై పసీనా పట్టింది. సెన్సెక్స్ 307 పాయింట్లు పడిపోయి 76,957 దగ్గర ముగిస్తే, నిఫ్టీ 95 పాయింట్లు నష్టపోయి 24,080 దగ్గర ఆగింది. అమెరికా–ఇరాన్ లఫడా వల్ల క్రూడ్ ఆయిల్ రేట్లు పెరిగి, ఇన్వెస్టర్ల దిల్ మే ధక్‌ధక్ మొదలైంది! నిపుణులు ఏమంటున్నారంటే.. నిఫ్టీ 24,200 లెవెల్ దాటితే తోడా వస్తుంది, లేకపోతే గ్రాఫ్ ఇంకా కిందకి జారే ఛాన్స్ ఉంది. ఆటో, బ్యాంకింగ్ సెంటర్లు కొంత సపోర్ట్ ఇచ్చిన, మార్కెట్ సీన్ చూసి ట్రేడర్ల దిల్ హోగయా కంగల్ .....

ఎంఐఎం మాజీ ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ గయాబ్..నగరంలో లఫడా, పొలిటికల్ సీన్ గడబిడ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 31:

ఎంఐఎం పార్టీ నుంచి అవుట్ అయిన ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ అకస్మాత్తుగా గైబ్ అయిపోవడం హైదరాబాద్ రాజకీయంలో పెద్ద తూఫాన్ లేపింది..ఉమ్రా యాత్ర ముగించుకుని శనివారం సిటీకి రాగానే బేగ్ సాబ్ కనిపించకుండా పోయారు. క్రమశిక్షణ లేదని పార్టీ అధిష్ఠానం బేగ్‌ని బహిష్కరించి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చెయ్యమంటే.. “మై నహీ కరూంగా, మై ఎంఐఎం కార్యకర్తగానే ఉంటా” అని భీష్మించుకున్నాడు. ఇంకోవైపు మైనర్ పాపపై ఆరోపణలు, డీప్‌ఫేక్ వీడియోల లఫడా నడుస్తుంటే సార్ సైబర్ క్రైమ్‌లో కేసు పెట్టాడు. ఒవైసీ సాబ్ న్యాయం చేస్తాడని ఆశపడ్డాడు. ఈ గ్యాప్‌లో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు నిష్పక్షపాత విచారణ కావాలని అవాజ్ లేపడం, బేగ్ సాబ్ అకస్మాత్తుగా గాయబ్ అవ్వడంతో సీన్ ఏక్ దమ్ సస్పెన్స్ అయిపోయింది.. అసలు కథ ఏందో తెలియాలంటే తోడా సబర్ చెయ్యాల్సిందే భాయ్..

ఎన్ని సాల్లు వాగినా దొరపాలన ఒప్పుకోరు.. హరీశ్‌పై పొంగులేటి ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 31:

బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ మంత్రి ఏనాడైనా జనాలను కలిశారా అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సెటైర్ వేశారు. కేసముద్రంలో 780 మంది రైతులకు పాస్‌బుక్‌లు, నారాయణపురం రైతులకు భూ ఆధార్ పాస్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భూభారతి తీసుకొచ్చి రైతుల భూ సమస్యలకు చెక్ పెట్టామని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామమే లేదన్నారు. బీఆర్ఎస్ సర్కార్ మొండి గోడల్లా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు ఇస్తున్నామని తెలిపారు. హరీశ్‌రావు చేస్తున్న కుట్రలను కల్వకుంట్ల కవితనే బయటపెడుతున్నారని అన్నారు. “ఎన్ని సాల్లు వాగినా, ఎన్ని అబద్ధాలు చెప్పినా.. తలకిందులుగా తపస్సు చేసినా తెలంగాణ ప్రజలు దొరపాలనను మళ్లీ ఒప్పుకోరు” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

నర్సు హత్య కేసు 30 గంటల్లో ఛేదన..

కిటికీ దారిన ఎంట్రీ, దారుణం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 31:

తుక్కుగూడ ప్రైమ్ కేర్ ఆస్పత్రి 21 ఏళ్ల నర్సు అత్యాచారం, హత్య కేసును సహాడీషరీఫ్ పోలీసులు, శంషాబాద్ టాస్క్‌ఫోర్స్ టీమ్ జస్ట్ 30 గంటల్లో ఛేదించింది. బిహార్‌కు చెందిన ఎండీ సనావుల్లా(34)ను టెక్నికల్ ఎవిడెన్స్‌తో అరెస్ట్ చేశారు. మెకానిక్ షాపులో పనిచేసే సనావుల్లా నెల రోజులుగా నర్సును గమనిస్తూ.. ఆగస్టు 28 అర్ధరాత్రి కిటికీ దారిన గదిలోకి ఎంటరైనట్టు పోలీసులు తెలిపారు. ఆమె ప్రతిఘటించి కేకలు వేయడంతో నిందితుడు దాడి చేసి గొంతు నులిమి హత్య చేసినట్టు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు పేర్కొన్నారు. మరుసటి రోజు నర్సు స్నేహితురాలు గదిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. కేసు దర్యాప్తులో నిందితుడి నుంచి శామ్‌సంగ్ ఫోన్, దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన పోలీస్ టీమ్‌ను శంషాబాద్ డీసీపీ రాజేష్ అభినందించారు.

ఆడబిడ్డలకే సేఫ్టీ లేదా..హరీశ్‌రావు ఫైర్..

సీఎం ఏం చేస్తున్నారంటూ నిలదీత!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 31

:తుక్కుగూడ నర్సు హత్య ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో ఆస్తులకే కాదు.. జనాల ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణ హత్యకు గురికావడం కలచివేసిందన్నారు. హత్య తర్వాత అత్యాచారం జరిగిందంటూ వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. శాంతిభద్రతలు ఇంత దిగజారితే హోం శాఖ కూడా చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే సర్కార్ మేల్కొంటుందని నిలదీశారు. కేసులో సమగ్ర దర్యాప్తు చేసి నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలని, మహిళల భద్రతపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

కల్యాణలక్ష్మికి కోర్టు బ్రేక్.. స్టేపై సర్కార్ అప్పీల్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 31:

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై సింగిల్ బెంచ్ విధించిన స్టేను ఎత్తేయాలంటూ తెలంగాణ సర్కార్ హైకోర్టు మెట్లెక్కింది. సీజే ధర్మాసనం ముందు సోమవారం అప్పీల్ పిటిషన్‌పై గరం గరం వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదిస్తూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా నిలుస్తున్న ఈ స్కీములు బాల్య వివాహాల నివారణలోనూ కీలకంగా పనిచేస్తున్నాయని కోర్టుకు తెలిపారు. అసలు సింగిల్ బెంచ్‌లో దాఖలైన పిటిషన్‌కే విచారణ అర్హత లేదని స్పష్టం చేశారు. రెండు పథకాల చట్టబద్ధతను సవాలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కేసును మంగళవారానికి వాయిదా వేసింది. రేపటి విచారణపై ఇప్పుడు అందరి చూపు పడింది.

ధరణి కంటే భూ భారతి దరిద్రం.. రేవంత్ ఇంటికి మాత్రం 22-A నుంచి విముక్తి!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 31:

సిద్దిపేటలో బీజేపీ మహాధర్నా సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్.రామచందర్‌రావు కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ భూ భారతి మరింత దరిద్రంగా తయారైందని ఫైర్ అయ్యారు. 22-ూ జీవోతో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సీఎం, రెవెన్యూ మంత్రి తప్పు జరిగిందని ఒప్పుకున్నా.. దిద్దుబాటు మాత్రం చేయడం లేదని మండిపడ్డారు. 403 సర్వే నంబర్‌లో రెండు ప్లాట్లకు సమస్య ఉంటే.. వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. అదే సర్వే నంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లు ఉందని చెబుతూ.. ఆయన ఇంటికి 22-A నుంచి ఎట్లా విముక్తి వచ్చిందని నిలదీశారు. బీఆర్ఎస్ అయినా.. కాంగ్రెస్ అయినా టైటిల్ మారిందే తప్ప దోపిడీ పాలసీలు మారలేదని ఎద్దేవా చేశారు.

మోదీ..ఇరాన్ ప్రెసిడెంట్ భేటీ..

యుద్ధం నడుమ బిగ్ బైటాక్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31:

కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ప్రధాని నరేంద్ర మోదీ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా జరిగిన ఈ ద్వైపాక్షిక సమావేశంలో భారత్--ఇరాన్ సంబంధాలపై గరంగరం చర్చ సాగింది. ఇరాన్‌లో యుద్ధం మొదలైన తర్వాత ఇరువురు నేతలు ముఖాముఖిగా కలవడం ఇదే తొలిసారి. పరస్పర ప్రయోజన రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇద్దరూ నొక్కిచెప్పినట్టు సమాచారం. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో పాటు పలువురు అధికారులు భేటీలో పాల్గొన్నారు. అమెరికా--ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ మీటింగ్‌కు ఇంటర్నేషనల్‌గా ప్రాధాన్యం ఏర్పడింది. హార్ముజ్ జలసంధి మూసివేత, అమెరికా ఆంక్షలతో భారత్--ఇరాన్ మధ్య ట్రేడ్‌పై ప్రభావం పడుతున్న వేళ.. తాజా భేటీపై ఆసక్తి నెలకొంది.

విజయ్ ప్రధాని నినాదం.. తమిళనాడు కూటమిలో దుమారం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31:

తమిళనాడులో “2029లో విజయ్ ప్రధాని” అంటూ టీవీకే చేస్తున్న ప్రచారం పొలిటికల్‌గా పెద్ద దుమారం రేపుతోంది. టీవీకే సీనియర్ నేత కే.ఏ. సెంగొట్టయన్.. విజయ్ దేశాన్ని నడిపే సత్తా ఉన్న లీడర్ అంటూ ఆకాశానికెత్తారు. దీంతో డీఎంకే, కాంగ్రెస్ మిత్రపక్షాల నుంచి కౌంటర్లు షురూ అయ్యాయి. 2029లో కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి తరఫున రాహుల్ గాంధీయే పీఎం అభ్యర్థి అని కాంగ్రెస్ నేత మాణికం ఠాగూర్ తేల్చిచెప్పారు. టీవీకే ఇదే లైన్ కొనసాగిస్తే తమిళనాడు కేబినెట్ నుంచి కాంగ్రెస్ బయటకు రావాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే నేత భారతి కూడా “ఊహలకు హద్దులుండవు.. రేపు విజయ్‌నే యూఎన్ చీఫ్ అంటారేమో” అంటూ సెటైర్ వేశారు. ఎండీఎంకే సైతం రాహుల్‌కే మద్దతు

ప్రకటించింది. మొత్తానికి “విజయ్ ప్రధాని” నినాదం మిత్రపక్షాల మధ్య మంటలు రాజేస్తోంది.

రాహుల్‌పై ఎఫ్ఐఆర్.. “వాల్మీకి మనోభావాలు దెబ్బతీశారు” అంటూ కంప్లైంట్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. వాల్మీకి కమ్యూనిటీకి చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు బుక్ చేశారు. మల్లికార్జున ఖర్గే సభ జరిగిన వేదికను శుద్ధి చేసిన వివాదంపై ఆగస్టు 29న డిల్లీలో రాహుల్ చేసిన కామెంట్లు తమ సామాజిక వర్గం మనోభావాలను గాయపరిచాయని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఆగస్టు 11న హల్ద్వానీ రాంలీలా మైదానంలో జరిగిన శుద్ధి కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. కానీ రాహుల్ వ్యాఖ్యలతో కార్యక్రమంలో పాల్గొన్న వారిని అంటరానితనం, దళిత వ్యతిరేకతను ప్రోత్సహించే వారిగా చిత్రీకరించారని మండిపడ్డారు. మరోవైపు.. ఖర్గే సభా వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు పెట్టేలా ప్రధాని మోదీ ఆదేశించాలని రాహుల్ డిమాండ్ చేశారు.

11 ఏళ్ల తర్వాత మళ్లీ గాంధీ స్మారకం వద్ద మోదీ.. బిష్కెక్‌లో గ్రాండ్ వెల్‌కమ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31:

కిర్గిస్థాన్ టూర్‌లో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. రాజధాని బిష్కెక్‌లోని మహాత్మా గాంధీ స్మారకాన్ని సందర్శించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత ఇదే స్మారకం వద్ద మోదీ మరోసారి పుష్పాంజలి ఘటించడం విశేషం. 2015లో కిర్గిస్థాన్ పర్యటనలో మోదీయే ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బిష్కెక్‌లో ప్రవాస భారతీయులు, సాంస్కృతిక, యోగా రంగాల ప్రతినిధులతో మోదీ ముచ్చటించారు. ఈ సందర్భంగా ‘మనస్: కిర్గిజ్ వీరగాథా కావ్యం’ పుస్తకాన్ని మోదీకి బహూకరించారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేస్తున్నందుకు ప్రతినిధులు మోదీని అభినందించారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకే ప్రధాని కిర్గిస్థాన్‌కు వెళ్లారు.

నేపాల్‌లో ప్రకృతి బీభత్సం.. 903 మంది మృతి..

4,247 మంది గల్లంతు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31

: నేపాల్--టిబెట్ సరిహద్దుల్లో ప్రకృతి సృష్టించిన ఖతర్నాక్ బీభత్సం ఇంకా కొనసాగుతూనే ఉంది.

హిమానీనదం, మంచు, రాళ్లు విరిగిపడటంతో ఆగస్టు 26న వచ్చిన ఆకస్మిక వరదలు ఉత్తర, మధ్య నేపాల్‌ను అతలాకుతలం చేశాయి. ఆరు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ నడుస్తున్నా మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. తాజా అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 903 మంది మృతి చెందగా.. 4,247 మంది ఆచూకీ గల్లంతైంది.

చిత్వన్‌లో 272, నావల్‌పరాసి ఈస్ట్‌లో 207, వెస్ట్‌లో 151, నువాకోట్‌లో 95, గోర్ఖాలో 62

, ధాదింగ్‌లో 55, తనహున్‌లో 37, రసువాలో 24 మృతదేహాలు వెలికితీశారు. గల్లంతైన వారిలో 85 మంది భద్రతా సిబ్బంది, 320 మంది విదేశీయులు ఉన్నారు. శిథిలాలు, బురదలో మరికొందరు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. దీంతో రెస్క్యూ టీమ్‌లు పగలు రాత్రి తేడా లేకుండా గాలింపు కొనసాగిస్తున్నాయి.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

బిగ్ బాస్ 10 ధమాకా..

దిల్ కా దడ్కన్ తేజ్, షో ఏక్ దమ్ ఖతర్నాక్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 31:

అరే భాయ్.. బుల్లితెరపై మళ్ళీ హంగామా షురూ కాబోతుంది..మన తెలుగు బిగ్ బాస్ సీజన్ 10 కి సీన్ ఏక్ దమ్ ఘమాసాన్ సెట్ అయిపోయింది. సెప్టెంబర్ 6 నుంచి షో స్టార్ట్, కంటెస్టెంట్ల సీట్ బెల్ట్ ట్రైట్..ఈసారి హౌస్‌లోకి మొత్తం 15 మంది ఎంట్రీ ఇస్తున్నారు. అందులో 9 మంది సెలబ్రిటీస్, 6 మంది ఆమ్ ఆద్మీ దిగబోతున్నారు. 'దశావతారం' కాన్సెప్ట్‌తో సరికొత్త టాస్కులు, ఖతర్నాక్ గేమ్స్ ఉండబోతున్నాయట. సవాళ్ళు ఏక్ సే బడ్కర్ ఏక్ ఉంటాయి.పాత కథలు బంద్, కొత్త డ్రామా షురూ.. బిగ్ బాస్ హౌస్‌లో ఎవరి బాషా నడుస్తదో, ఎవరు కింగ్ అయితారో చూడాలంటే తోడా సబర్ కరో భాయ్..

క్రీమ్ డ్రెస్సులో... రైజా ఏక్ దమ్ జకాస్ !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 31:

మన రైజా విల్సన్ క్రీమ్ కలర్ శాటిన్ స్లిప్ డ్రెస్సు వేసుకొని పక్కా కిర్రాక్ లుక్ దించింది.. ఆ డ్రెస్సుపై సున్నితమైన లేస్ వర్క్, చెవులకు పొడవాటి మోతీల జుంకాలు చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఆకర్షణీయమైన అదా, ఆ మోడ్రన్ స్టైల్ చూసి అభిమానుల దిల్ ఏక్ దమ్ ఖుష్ అయిపోయింది. క్రీమ్ శాటిన్‌లో రైజా చేసిన హంగామా చూస్తుంటే హైదరాబాద్ జనాలకి దిల్ మే గిటార్ బజ్ రహా హే.. పక్కా కస్సు లుక్‌తో అందరినీ ఫ్లాట్ చేసేసింది.

కిర్రాక్ పసుపు డ్రెస్సుతో ...నిక్కీ తంబోలి మెరుపులు..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 31:

మన నిక్కీ తంబోలి ఖాస్ యెల్లో కలర్ డ్రెస్సులో ఏక్ దమ్ జకాస్ లుక్ ఇచ్చినది బాస్.. స్ట్రాప్‌లెస్ టాప్‌పై మోతీల క్లాస్ప్ డిజైన్ తో పక్కా క్లాసిక్ అందం దించాయి. తన ఒత్తైన జుట్టుని ఒక వైపుకి వేసి, క్యూట్ కాలర్‌బోన్‌పై హల్కాగా చేయి పెట్టి ఇచ్చే పోజు ఉందే.. బాబోయ్, బహూత్ ఖూబ్‌సూరత్ ఉంది.. ఈ డ్రెస్సులో పొమేష్ మెరుపు, ఆ దాసుడు చేసే కస్సు లుక్స్ చూసి ఫ్యాన్స్ దిల్ ఏక్ దమ్ ఖుష్ అయిపోయింది..

రాకింగ్ స్టార్ యష్ మమ్మీ కడక్ ఎంట్రీ..

తోప్ సమాధానం, విమర్శకుల నోళ్లు బంద్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 31:

మన కన్నడ రాకింగ్ స్టార్ యష్ గురించి బయట బహుత్ తుఫాన్ నడుస్తోంది.. 'టాక్సిక్' సినిమా ఆశించినంత ఆడలేదని, 'కేజీఎఫ్' వల్లే పాన్ ఇండియా స్టార్ అయ్యాడని అల్లు అరవింద్ అన్నారని ఇంకొందరు కామెంట్లు చేస్తుంటే.. యష్ మమ్మీ పుష్ప అరుణ్‌కుమార్ ఏక్ దమ్ కడక్ రీతిలో సీన్‌లోకి దిగింది.. మీడియా ముందుకు వచ్చి నా కొడుకు ఏమీ రాత్రికి రాత్రే తోప్ కాలేదు భాయ్ అని ఇచ్చిపడేసింది. కేజీఎఫ్ కంటే ముందే కన్నడలో 5 బ్లాక్‌బస్టర్లు కొట్టాడని గుర్తుచేసింది. కొందరిలాగా బాప్‌కే పైసే, వారసత్వం లేవు.. ఒక బస్సు డ్రైవర్ కొడుకుగా వచ్చి స్వయంకృషితో పైకి లేచాడని గర్వంగా చెప్పింది.కష్టపడి పైకి వచ్చినోడిని చూసి ఎందుకురా భయం అని అడిగేసరికి విమర్శకులకి పూరా పసీనా పట్టింది.. మమ్మీ చెప్పిన దెబ్బకి సోషల్ మీడియాలో వీడియోలు ఏక్ దం వైరల్.. ఫ్యాన్స్ దిల్ ఖుష్ అయిపోతుర్రు..

బాలయ్య 'చీదీఖ111' టైటిల్ ధమాకా.. సీన్ ఏక్ దమ్ కడక్, ఫ్యాన్స్ దిల్ ఖుష్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 31

:మన నందమూరి నటసింహం బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబోలో 'చీదీఖ111' సినిమా రచ్చ షురూ అయింది.. 'వీరసింహారెడ్డి' తర్వాత వస్తున్న ఈ పవర్ ఫుల్ యాక్షన్ డ్రామాపై బాక్సాఫీస్ దగ్గర హైప్ ఏక్ దమ్ తోప్ ఉంది.ఈ మూవీలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ ఖతర్నాక్ విలన్‌గా అలరించబోతున్నారు .ఇటీవల షూటింగ్‌లో బాలయ్యకి చిన్న ఇంజ్యూరీ అయ్యి విరామం ఇస్తే, ఫ్యాన్స్ కి పూరా పసీనా పట్టింది. కానీ మేకర్స్ సెప్టెంబర్ 6న టైటిల్ అనౌన్స్‌మెంట్ అని క్రేజీ అప్‌డేట్ ఇచ్చిపడేసారు.. "ఆ సింహాన్ని బయటకు వదిలింది ఎవరు" అనే మాస్ క్యాప్షన్‌తో వదిలిన వీడియో నెట్టింట ఏక్ దమ్ వైరల్ అయిపోయింది. 'గాడ్' 'దాదా' అనే పేర్లు వినబడుతున్నా.. 'దాదా' అనే టైటిల్ పక్కా ఫిక్స్ అని టాక్.. తమన్ మ్యూజిక్‌తో డిసెంబర్ క్రిస్మస్‌కి థియేటర్లలో రచ్చ లేపడానికి బాలయ్య దిగుతున్నాడు. థియేటర్ల ముందు రచ్చ చూడాలంటే తోడా సబర్ కరో భాయ్!

ఢిల్లీలో దారుణం.. స్లీపర్ బస్సులో బాలికపై అరాచకం, ఇద్దరు నిందితుల అరెస్ట్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31:

దేశ రాజధాని ఢిల్లీలో కశ్మీరీ గేట్ ప్రాంతంలో కలకలం రేపే ఘోర ఘటన వెలుగులోకి వచ్చింది. 11వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల మైనర్ విద్యార్థినిపై స్లీపర్ బస్సులో సామూహిక అత్యాచారం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో బస్సు డ్రైవర్ కుల్‌దీప్, కండక్టర్ సందీప్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం.. ఆగస్టు 4న కుటుంబ సభ్యులపై కోపంతో ఇంటి నుంచి బయటకు వచ్చిన బాలిక, దారి తప్పి పరీక్షా చౌక్ వద్ద ఆగింది. నోయిడా వెళ్తామని చెప్పి ఎక్కించుకున్న డ్రైవర్, కండక్టర్.. ఖాళీగా ఉన్న స్లీపర్ బస్సులో ఆమెపై అరాచకానికి పాల్పడి, చంపుతామని బెదిరించి కశ్మీరీ గేట్ దగ్గర దింపేశారు. బాధితురాలి ఫిర్యాదుతో సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, బస్సును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ నివేదికలతో పాటు పోక్సో చట్టం కింద తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

హైవేపై ఫ్యామిలీ ఫుడ్.. పిక్నిక్ అనుకున్నరా భాయ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31

:రాజస్థాన్‌లో కొత్తగా ప్రారంభమైన ఎక్స్‌ప్రెస్‌వే దగ్గర ఓ కుటుంబం భోజనం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యి తెగ దుమారం రేపుతోంది. రోడ్డుపైనే దస్తర్‌ఖాన్ పరిచి ఫ్యామిలీ మొత్తం భోజనం చేస్తున్నట్టు వీడియోలో కనిపించింది. దీంతో "హైవేనా.. ఫంక్షన్ హాలా?" అంటూ నెటిజన్లు ఫైర్ అయ్యారు. ప్రజా రహదారులను ఇట్లా పర్సనల్ ఫంక్షన్లకు వాడటం ప్రమాదకరమని, చెత్తాచెదారం పడేస్తే ఇంకా దరిద్రమని కామెంట్లు చేశారు. అయితే తర్వాతి దృశ్యాలను బట్టి కుటుంబం ఎక్స్‌ప్రెస్‌వేపై కాకుండా.. హైవే పక్కనున్న విశ్రాంతి ప్రదేశంలో బస్సు పార్క్ చేసి భోజనం చేసినట్టు కనిపిస్తోంది. దీంతో అసలు మేటర్ ఏందనే దానిపై సోషల్ మీడియాలో డిస్కషన్ షురూ అయింది.

పెండ్లి చేస్కో భాయ్.. బ్యాంక్ నుంచి నైట్‌క్లబ్ దాకా మ్యారేజ్ సౌఁటర్లే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31

:చైనాలో పెళ్లిళ్ల రేటు పడిపోవడంతో సర్కార్ కొత్త జుగాడ్ షురూ చేసింది. మ్యారేజ్ రిజిస్ట్రేషన్‌ను ఈజీ చేసేందుకు బ్యాంకులు, ఆస్పత్రులు, ఎయిర్‌పోర్టులు, మెట్రో స్టేషన్లు, చివరికి నైట్‌క్లబ్‌లలోనూ సర్టిఫికెట్లు ఇచ్చే సదుపాయం కల్పించింది. తియాంజిన్‌లో పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్‌లోనే రిజిస్ట్రేషన్ మొదలైంది.

షాండోంగ్‌లో ప్రీ-మ్యారేజ్ చెకప్, ఫెర్టిలిటీ కౌన్సెలింగ్ కూడా ఒకేచోట అందిస్తున్నారు. గ్వాంగ్‌జౌ ఎయిర్‌పోర్టులో పెళ్లి రిజిస్టర్ చేసుకున్న జంటలకు ఉచిత ఎయిర్‌పోర్ట్ ఎంట్రీ కూడా ఇస్తున్నారు. షాంఘై నైట్‌క్లబ్‌లోనూ మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకునే ఛాన్స్ ఉంది. అయినా పెళ్లిళ్లు తగ్గుతూనే ఉన్నాయి. ఆర్థిక అనిశ్చితి, కెరీర్, వ్యక్తిగత స్వేచ్ఛపై యువత ఫోకస్ చేయడమే అసలు మేటర్ అంటున్నారు నెటిజన్లు.

నీవీ బ్లూలో హెబా అదా..

నజర్ హటావు తో దిల్ ఫిదా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 31

:హెబా పటేల్ నేవీ బ్లూ కలర్ వన్-షోల్డర్ క్రాప్ టాప్, డ్రెప్డ్ స్కర్టులో కిర్రాక్ పోజు ఇచ్చారు.. నడుముపై హాత్ పెట్టి, జుట్టు వెనక్కి ముడివేసి, మెరిసే చెవిపోగులతో ఏక్ దమ్ జకాస్ ప్రారంభించబడింది. ఆ కాటిల్ లుక్ చూసి హైదరాబాద్ ఫ్యాన్స్ దిల్ ఖుష్ అయిపోతున్నరు..హెబా మెరుపులకి పోరీల నజర్, పోరల దిల్ ఫిదా అయిపోవాల్సిందే!

వరదలో దున్నపోతుపై రైడ్.. అసలు మేటర్ తెలిస్తే షాక్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 31:నేపాల్ వరదల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడుకునేందుకు దున్నపోతు వీపుపై ఎక్కి గట్టెక్కిన వీడియో సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. ఉధృతంగా దూసుకొస్తున్న వరదలో చిక్కుకున్న వ్యక్తి.. ఏమాత్రం లేట్ చేయకుండా దున్నపోతును పట్టుకున్నట్లు వీడియోలో కనిపించింది. నుడిగుండాలను దాటుకుంటూ ఆ మూగజీవి అతడిని సేఫ్‌గా ఒడ్డుకు చేర్చినట్లు చూపించారు. దీంతో నెటిజన్లు "ఆపదలో దేవుడిలా ఆదుకుంది" అంటూ తెగ పొగిడారు. కానీ అసలు మేటర్ వేరే.. ఈ వీడియో ఏఐతో క్రియేట్ చేసినదిగా తెలుస్తోంది. విపత్తుల పేరుతో ఫేక్ ఏఐ వీడియోలు తయారు చేసి వ్యూస్, లైక్స్ కోసం సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఏది నిజం.. ఏది ఏఐ మాయో చెక్ చేసుకోకుండా నమ్మొద్దంటూ నెటిజన్లు హెచ్చరిస్తున్నారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396